

# గాజుమేడ

వాకాటి పాండురంగారావు

"బాబ్బాబూ! రాత్రి పదిం మండి కావలా కాశావండి. ఈ పరుట్టుకు రాడానికి మూడయిపోయిందండి.... నా కష్టం తవరే సూడాల..." అని ...కుంటున్నాడు కన్నారావ్.

"మవ్వేవిన్నిగంటలుంటే నాకేమీ.... సరుకంతా యిస్తే నాలుగురూపాయలకన్నా గిట్టుబాటవదు" అన్నాడు శ్రీపతి.

"అలాగవకండి బాబూ! ఆ "పిఐసెప్పె" జమాన్ను తప్పించుకోవడ! కష్టమయి కొంతొగ్గిసి పారొచ్చినానండి... మళ్ళీసుట్టు తగ్గిద్దుగాని ఇప్పుడు పదిరూపాయలిప్పియండి!"


"బావుందిరో నీ వ్యాపారం.... నేనేటి నోట్లు అచ్చుకొడతన్నా ననుకుంటున్నావేమి? అసలింకోడు ఇంకోడు అయ్యుంటే మూడ్రూపాయలకన్న పైసివ్వను. రెండేళ్ళనుంచి తెలిసినోడివికదా, బుద్ధిమంతుడివి కదాని నాలుగన్నాను అంతే."

"నాలుగు మరీ తక్కువబాబు.... నాతోటి ఇంకో ఇద్దరు గుంటన్నారుబాబు.... ఆళ్ళిద్దరికే కావలా కాసినందుకు రెండేసివ్వాల. మరింత కష్టపడినందుకు నాకో రెండన్నా రావద్దా చెప్పండి!"

"ఓసోస్! రెండో ఎక్కువ మాబాగా బట్టీ పట్టీసినావ్‌గాని ఇంకో రూపాయి కలుపుకో. ఇంద.... ఐదూ తీస్కెళ్ళిపో.... ఇష్టం లేకపోతే నీ సరుకట్టుకెళ్ళి ఇంకోకాడమ్ముకో."

"దయసూపండి బాబూ!"

"ఇందులో దయేటుందోయ్? నువ్వు కష్టపడ్డావు! జవానుకంట్లో కారం కొట్టినావ్. బోర్డు సరుకట్టుకొచ్చినావ్ అంతవరకు సరే... ఆ



తర్వాత ఏటవుతుందో తెలుసా నేనేటి మినిష్టరనుకున్నావా, నేపోతే ఆర్డీ బావమరిదనుకున్నావా? నాకూ పోలీసులనీ కమ్మర్షియల్ టాక్సోళ్ళనీ అల్లుళ్ళున్నారుగ, రెయిడింగులు, కట్నాలు, చదివింపులూ వుంటాయా? ఎలక్షన్ ఫండ్స్ వుంటాయా...? అవన్నీ తడవకు వెయ్యి రెండువేలు కదిలి పోతుంటాయి... అవన్నీ ఎవడిచ్చుకుంటాడు.... ఇందకే ఇన్నిచ్చి, నీకూ కూడా వందలూ వందలూ ఇస్తే... ఇక నేను పూరీ గన్నాథమెళ్ళి పండాల్లో కల్సిపోవాలంతే! అని ఖరాఖండీగా చెప్పాడు శ్రీపతి.

ఇంక గీ పెట్టుకున్నా పైసరాదని తెలిసి రెండు రెండూపాయల నోట్లనూ, ఒక రూపాయనోటునూ అరచేతిలోంచి ఇకించుకుని—"వస్తానుబాబూ—" అని పోటోయాడు కన్నారావ్.

చూడు కన్నారావ్.... పంచీల బద్దీలు కావాలన్నాడాయన.... బద్దీకి రూపాయిస్తానన్నాడు.

పిర్రమీద అతుకువేసిన మాసిపోయిన లాగు చర్మంలో చర్మంగా కలిసిపోయిన ఫారిన్ బనియన్, సన్నగా అయిదడుగుల ఎత్తు, గద్దకళ్ళలాటి కళ్ళు. జూనియర్ బాబా లాటి జుత్తు, వందమీటర్ల పరుగు పందెంలో సునాయసంగా జాతీయ రికార్డు స్థాపించగల కాళ్ళ—ఇదీ కన్నారావ్ ఆకారం.

సువిశాలంగా పరుచుకుని వున్న రేవు ఎస్టేటులోంచి ఇనుపకూచలు, బద్దీలు, మేకులు, కుళాయిల, తలుపుల చిలుకులు, ఫిష్ప్లేట్లు వగయిరాలను తస్కరించడం వాడి వృత్తి. వాడి వయసు పదహారు, వాడి వయసు వృత్తి నాలుగు.

కన్నారావు పుట్టింది కుళ్ళుకాల్వ ఒడ్డున. పెరిగిందీ అక్కడే.

వాడి తండ్రి అప్పారావ్ సైకిల్ రిక్షా తొక్కుతాడు. బాగా డబ్బులు వచ్చిన రోజున తప్పతాగి ఎక్కడో పడుకుండిపోతాడు. ఇంటికి రాడు. డబ్బులు మిగలని రోజున ఇంటికొచ్చి పెళ్ళాం సింహాచలాన్ని రగడ చేసి నాలుగు బాది వెళుతుంటాడు. సింహాచలం మూడిళ్ళలో పాచి పని చేస్తుంది. గద్దీ సుద్దీ తిని ఆ ముప్పై రూపాయలతో కాలక్షేపం చేస్తుంది. కన్నారావు వారానికయిదో పదో తెచ్చిస్తుంటాడు. వాడు డబ్బు ఎలా సంపాదిస్తున్నాడో తెలిసిన సింహాచలం— "ఒరబ్బీ.... కన్నారావూ! ఈ దొంగ బతుకు మానెయ్యరా! ఎవరి కాళ్ళన్నా అట్టుకుని ఏదన్నా పనిలోకి జేర్పిస్తాను.... చేరి మానంగా బతకరా—". అంటుంటుంది. వాడిప్పించుకోకుండా ఎంగిలి సిగరెట్టు వూదుతూ పరుగెత్తి పోతాడు. గుడిసె ముందు తలపట్టుక్కూచుండి పోతుంది సింహాచలం, ఆమె ఎదుట కుళ్ళు కాలువ...

దాని కావలి ఒడ్డు కన్నారావు, ఈవలి ఒడ్డు అప్పారావు అయితే ఆ కాల్వనిండా, ఎన్నడూ ఎండకుండా, పుష్కలంగా పారే, పళ్ళు తొముకుంటూ పారే వూరంతటి కంపు నీళ్ళే సింహాచలం జీవితం.

....కన్నారావు వెళ్ళి పోయాక శ్రీపతి వాడమ్మి వెళ్ళిన సరుకంతా చూశాడు. "—స్టెయిన్లెస్ స్టీలు సామాను వుంది... ఎంత లేదన్నా రెండొందలు వస్తుంది..." అనుకుని వాటి తటనీ వెనక గదిలో పెట్టి తాళం వేసి ముందు వైపు షాపులో కొచ్చాడు. గృహ పకరాలు, ఇనుప సామానులు, పైపులు, ఫిట్టింగులు వగైరా అమ్మే ఆ షాపు ఆరుగురు గుమాస్తాలతో, కొనుగోలుదార్లతో పవర్లో వున్న పార్టీలా కళకళలాడి పోతూంది.

ఓ గంటయ్యాక దీపాలు వెలిగించి శ్రీపతి దీపాలకు దండం పెటాడు. రెండగరొత్తులు వెలిగించి దేవుళ్ళ పటాల దగ్గరగా పెట్టాడు. మళ్ళీ దండం పెట్టాడు అటు వినాయకుడు, ఇటు సత్యన్నారాయణస్వామి! మధ్య మహాలక్ష్మి వున్నారు—అందంగా, రంగు రంగుల గాజు పలకల వెనక చట్రాలలో బిగిసి వాళ్ళ ముఖాలమీది నవ్వులు—ఈ మానవ దారిపూజలు దొంగ దండాలు తెలిసి నవ్విన నవ్వులో—లేక చట్రంలో బిగిసి బంధించబడిన నిస్సహాయతకు అష్టకాల పొగ దట్టంగా కమ్ముకొనే దైన్యహీనతకు—ఏడవలేక నవ్విన నవ్వులో తెలియదు మరి.... అగరొత్తుల పొగ ఆ ముఖారవిందాలకు కప్పి వేసింది — అది కారుల ముఖాన వింటిలను ధనధూపం కప్పి వేసినట్టు.... ముగ్గురికీ కలిపి రెండరటి పండ్లు అతి భక్తితో నైవేద్యం పెట్టి శ్రీపతి—ఆ రెండింటినీ తాళాల గుత్తికున్న చాకుతో ఎనిమిది భాగాలుగాచేసి ఆరుగురు గుమాస్తాలకూ తలో ముక్క ఇచ్చి, తనో ముక్క కళ్ళ కద్దుకుని నోట్లో వేసుకున్నాడు. ఎనిమిదవ ముక్క నేమి చేద్దామా అనుకుంటు దగ్గర వీధితో తన దుకాణం ఎదుట నిల్చున్న ముష్టివాడు కనబడ్డాడు. వాడికి "దీపాలు పెట్టగానే ఎప్పుడూ రాకు, తెలిసిందా?" అని చారుచాక్యవల్లించి వాడికో అరటి పండు ముక్కనిచ్చి, చేతిని తన స్వివెల్ చేర్మీది తువ్వాలుతో తుడుచుకున్నాడు.

ఇంకో అరగంటయ్యాక — లేచి పెద్ద గుమాస్తాను కేకేసి "ఇటుగ ....జాగ్రత్తగా చూసుకుంటూ వుండు. ఇప్పుడే వది నిము షాల్లో వస్తాను — " అని చెప్పి లేచి, నాలుగు వీధులవతల వున్న సిమెంటు దుకాణానికి వెళ్ళి అక్కడవున్న తమ్ముడితో ఆ నాటి మంచి చెడ్డలన్నీ ముక్కున్నాడు. పదులు వగైరా చూసుకున్నాడు. ఏమి దిన్నరకు మళ్ళీ హార్డ్వేర్ దుకాణానికి వెళ్లాకు తొమ్మిదింటావుకు షాపు కట్టేశారు.

తొమ్మిదిన్నరకు గుమాస్తా ఆఖరు సారిగా తాళం కప్పలాగి చూడడాన్ని గమనించాక బైలుదేరాడు శ్రీపతి.

ఇంట్లో డైనింగ్ టేబిల్ దగ్గర కూచుని భోజనం చేస్తున్న శ్రీపతికి భార్య సుమతి వడ్డిస్తూంది.

రేడియో వివిధభారతిలో "ఆసూభరీ హై-యే జీవన్‌కీ కహానీ" అని మహేష్ కాబోలు పాడుతున్నాడు. గాలికి కర్టెన్లు మెత్తగా కదులుతున్నాయి.

పెరుగన్నం కలుపుతూ శ్రీపతి అడిగాడు- "శ్రీను ఇంకా నిద్రపోలేదు?"

"వాళ్ళ నాన్నమ్మ దగ్గర కథ చెప్పించు కుంటున్నాడు...." అని నవ్వింది సుమతి. ఆమె నవ్వకన్నా ఎక్కువగా మెరిసింది ఆమె రవ్వల ముక్కుపుడక.

ఆ డైనింగ్ హాలు కవతల వైపున ఉన్న పడకగదిలో ఏడేళ్ళ శ్రీనివాసు "ఊ"కొడుతుండగా, వాడి తల దువ్వుతూ వాళ్ళ నాన్నమ్మ పరీక్షిత్తు మహారాజు కథ చెబుతూంది.

"ఆ విధంగా ఆ పరీక్షిత్తు మహారాజు శమీక మహర్షి మెడలో చచ్చిన పామును వేలాడవేసి వెళ్ళడం తెలిసిన ఆ మహర్షి కొడుకు శృంగి మండిపడ్డాడు. "ఈ తుంటరి పని చేసిన రాజు ఈనాటి కేడవదినం తక్షకుడనే పాముకాటుచే చచ్చుగాక!" అని శాపం పెట్టాడు శృంగి. ఆ శాపం సంగతంతా ఎలాగో పరీక్షిత్తు మహారాజుకు తెలిసిపోయింది. ఎలాగయినా ఆ పాముబారిడి తప్పించుకోవాలని చెప్పి, ఏడు సముద్రాల పైన ఒక ఒంటి స్తంభం మేడ కట్టించుకుని, అందులోకి ఈగ కూడా రాకుండా కట్టుదిట్టం చేసుకుని అందులో వుండసాగాడు—"

"ఏరా శ్రీనయ్యా!ఇంకా నిద్రపోలేదా?" అని గుమ్మందగ్గర నిలబడి అడిగారు శ్రీపతి.

"లేదురా! వాడివాళ నాదగ్గరే పడుకుంటాడట-" అంది శ్రీపతి తల్లి.

'ఊ! కథచెప్పు నాన్నమ్మా-" అని నసిగాడు నిద్ర కలిసిన విసుగుతో శ్రీనివాస్.

ఆమె మళ్ళీ కథ నెత్తుకుంది.

నవ్వుతూ శ్రీపతి పడకగదిలోకి వెళ్ళాడు. అసరికే సుమతి వెండి పళ్ళెంలోంచి ఆకులు ఒక్కొక్కటీ తీసుకుని ఈనెలుతీసి చుత్రి, సున్నం రాస్తూంది. ఆతడు రాగానే వక్కపొడి చేతికిచ్చింది.

వక్కపొడి నములుతూ నెమ్మదిగా అడుగులేశాడు శ్రీపతి, కిటికీ దగ్గరకువెళ్ళాడు. బయటకు చూశాడు. క్రింద తోట వీధిలోని నియాన్‌దీపం వెలుగుతో ఆడుకుంటూంది, సాయంకాలం పడ్డ ఆ కొద్ది వానచినుకులకే తోటలోని ఆకుపచ్చదనమంతా పులకరించినట్టుంది.

"ఏమండీ!" అన్నపిలుపు విని తిరిగాడు శ్రీపతి.

తమలపాకు చిలక నందుకున్నాడు శ్రీపతి, ఆమె చేయి వసువుగా వుండడం గమనించి అడిగాడు.

ఇవాళ శ్రావణ మంగళవారం కదా.... నోము నోచుకున్నాను—" అంది సుమతి.

- బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటవ సూంది. సూర్యాబాగ్ కూడలి దగ్గరకాస్త రద్దీ తగ్గింది. బండిమీద "సుగంధి, నిమ్మ ఆరెంజ్ క్రష్"లమ్మేదుకాణం మాత్రం జోరుగా వుంది.

పార్కు పిట్టగోడ మీద కూచుని వున్నారు కన్నారావూ, వాడి దోస్తులిద్దరూ. సత్తెం, కన్నారావు వయసువాడే. ఇంకోనల్లగా ... టాడు పీటర్ ఎర్రగా ఏయూరపియన్‌గా ... రష్యన్ లాగో వుంటాడు వాడక్క ... అమ్మేగాని ఎవరికీ భార్యకాదు కుళ్ళుకా... ఒడ్డున నావికుల కేళీ గృహాలలో పీటర్ ... గుడిసె ఒకటి. వాడు మిగత ఇద్దరి ... కాస్త చిన్న వాడుగా కన్పిస్తాడు.

"ఓ సిగరెట్టుంటే ఇవ్వరా" ... సత్తెం.

"ఏటా దర్జా సిన్నారీ ఊరో ..." అనాడు కన్నారావు.


"నాకాడున్నా యిరోయ్—" అని ... లాగు జేబులోంచి రెండు సిగరెట్టు ... నాగయిదు ఆర్పేసిన బీడీలూ, ఒ... ముక్క తీసి దోసిట్లో వుంచాడు పీ... అందులో నుండి ఒక సిగరెట్టు తీసి ... తన దగ్గరున్న అగ్గిపుల్ల గీసి, వెల్గిం... సత్తెం. ఇంకో సిగరెట్టు పీకదుకున... రావు సత్తెం సిగరెట్టు నుండి" ... అంటించాడు. తన సొకంతా మళ్ళీ జే... పెసుకున్నాడు పీటర్.

రోడ్డుకు అవలి వైపుకు ఒక ప్రక... సెయింట్ పేట్రిక్ కాన్వెంట్ పిల్లలు ... మంది క్యూ పద్ధతిలో నడుసున్నారు. ... యూనిఫారాలు ఆ ఎండలో తళతళ ... స్తున్నాయి. ఇద్దరు టీచరమ్మల సాయ... ఆ పిల్లలందరూ "లివింగ్ ఫ్రీ" సినిమా... వెళుతున్నారు.

"అళ్ళను సూడ్రా...."

"ఎక్కడ కెళుతున్నారో ఏటో—"

"ఆటాకియి వుంటాది...."



"ఆటల కయితే ఇళ్ళెందుకు వెళ్ళడం"....

"సదవాల, పాటాలు రాయాల, ఆడాల...."

"మరి మనకో...." సత్తెం ప్రశ్నకు జవాబుగా నవ్వాడు కన్నారావు ఆ నవ్వు చూచివుంటే గాంధీ మహాత్ముడు గాడ్సే వచ్చేదాక బతికేవాడు కాదు; తక్షణం ఆత్మ హత్య చేసుకునేవాడు.

"సిన్మాల్లో ఇలాగే వుంటాయ్ పిల్లలు."

"ఓరారే! నిన్న 'పైగంబర్' సిన్మా సూశావ్రా! అందులో ఎన్టీవోడు ఫీట్లు యేసి నాడురా....ఆడవ్వ గుండె ఆగిరిపోయిం దనుకో...."

" ఫీట్లన్నీ వాడు సెయ్యడసె .... యుద్దాలు, బాక్సింగ్, గెంతడాలు అవ్వన్నీ సెయ్యడాన్కి వేరే మనుషులుంటారంట-"

"తగ్గు బ్రదర్—ఎన్టీవోడంటే ఏటను కున్నావేటి—" ఎంకటేశుడి అవతారం నాటోడు. ఇలాగను కుంటే ఆగా ఆకాశం లోకి ఎగిరీయగల పసరుందాడికి" అని సిగరెట్టు ఆఖరి దమ్ములాగి అవతలికి పారేశాడు సత్తెం.

"పైగంబర్‌లో జయమాలుందిరా!"

"జయమాలిని డాన్సుందనుకో ...." కాని జైప్రదుంది గురూ పావల ఐస్‌క్రీం పుల్లనాగుందనుకో—"

"నా కేటో జైప్రదిష్టం లేదు బ్రదర్. ఆడదంటే సీ విద్యే....అంతే! సుక్కా నాగుంటాది గుంట!"

—ఆ వెనకాల నాలుగు ఇనప స్తంభాల మీద నిలబెట్టిన సువిశాలమైన సినిమా బోర్డుమీద ఒయ్యారాలు ఒలకబోస్తున్న ఘనజఘనలూ, పీన పయోధరాగనలూ ఈ కుర్రాళ్ళ మాటలు విని నవ్వుకుంటున్నారు జలతారు రంగులలో.

—ఆ రాత్రి పదకొండు దాటింది. మిత్రులు ముగ్గురూ పాత పోస్టాఫీసు వైపు నుంచి ఒక్కొక్కరుగా మోషన్ వంతెన దాటారు. ఎడమవైపు కొండమీంచి లైటవుసు దీపం వుండుండి జిగేల్మంటూంది! అవతలి కొండమీద చర్చి ఇంకో లోకానికి చెందిన దానిలా నిలబడి వుంది.

గుంట నక్కల్లా, ఆరితేరిన అడు గులతో, దూరదూరంగా నడుస్తూ ముగ్గురూ నాలుగు జతల రైలు పట్టాలు దాటారు. వాళ్ళ వెనకాల కన్వేయర్ బెల్ట్ రొదచేస్తూ ఇనుప ఖనిజాన్ని మోసుకెళ్తూంది. జపాను వాడి కోసం. ఈ ముగ్గురూ ఇనుప సరుకు కోసం వేటాడుతున్నారు శ్రీపతి దుకాణం కోసం.

వరుసగా మేంగనీసు ఖనిజం వున్న రైలు వ్యాగన్లు శ్రీరామ రక్షలా నిలబడి వున్నాయి. కాస్త ముందుకు మేంగనీసు రాళ్ళ డంపుల దగ్గర విద్యుద్దీపాల వెలు గులో నైట్ షిఫ్ట్ కార్మికులు స్కిప్పుల్లోకి నింపుతున్నారు. ఆ స్కిప్పులనబడే బకెట్ల లాటి వాటిని లాక్కుంటూ చిన్న ఆవిరింజను రేవులోకి తీసుకెళ్తే అక్కడ కీ బెర్త్ దగ్గర మాంగనీసు ఓడుంది.

అర్ధ రాత్రయినా అక్కడ కార్మి కుల కేకలు, మాంగనీసును తట్టకెత్తి, స్కిప్‌లోకి పోసిన చప్పుళ్ళు, ఇంజను కూత, స్టీమరు పిలుపు, టగ్ అరుపు, కన్వే యర్ రొదతో కోలాహలంగా వుంది

వేగన్ల చాటున, మధ్యన నక్కి కూచుని పని మొదలెట్టారు కన్నారావు, పీటర్, సత్తెమూ రాతితోనే వదులు చేయసాగేరు; విరగ్గొట్టసాగారు; పీకసాగారు ఫలానాది కావాలనికాదు, ఇనుపది ఏది వస్తే అది. మానవ అయస్కాంతాల్లాగా పని చేయ సాగారు మధ్యమధ్య సి.ఇ.ఎస్.ఎఫ్. జవా నెవడన్నా వస్తాడేమోనని చూచుకుంటూ పని సాగిస్తున్నారు. సత్తెం వేగను అడుగు భాగంనుండి ఒక నాలుగంగుళాల కడ్డీలాంటి దాన్ని పెరుకేయగలిగాడు. కన్నారావ్ ఒక ఫిష్ ప్లేట్‌ని తొలగించాడు. పీటర్ పట్టాలకు బిగించిన నట్లు బోల్టులు వదులుచేస్తున్నాడు.

ఒంటిగంటయింది.

ఆకాశం లక్షలాది కళ్ళతో ఈ అనేకా నేక దృశ్యాలను చూస్తున్నది.

"కీచ్‌ర్" మని పక్షి అరిచింది.

కాని, అది పక్షి కాదని చెప్పింది సత్తెం చెవి. కుడిచేతి బొటనవేలిని, చూపుడు వేలిని నోట్లో కలిపేలా కుడిచి చిన్న వార్నింగ్ ఈల ఇచ్చాడు వెంటనే. గబగబా కడ్డీని తీసు కుని వేగన్ అడుగునుండి మళ్ళీ కాల్వ వైపు వచ్చేశాడు. సత్యం హెచ్చరికను విన్న పీటరూ జవాను వస్తున్నాడని తెలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర కొచ్చాడు ఓవర్ బ్రిడ్జి మీదవున్న జవాను "కోన్ హై!" అని అరిచేసరికి — తుపాకి గుళ్ళ వర్షం మొదలయినట్లుగా పరుగెత్తారు సత్తెమూ, పీటరూ. సత్తెం మోషన్ బ్రిడ్జి కేసి పారిపోయి చీకట్లో కలిసిపోతే పీటర్ కుళ్ళు కాల్వ కడ్డంపడి దాటేశాడు.

కాని రాళ్ళ డంపులకు దగ్గరగా వేగన్ల మధ్య "పని కానిస్తున్న" కన్నారావ్‌కి పక్షి అరుపులాటి జవాను విజిల్ కాని, సత్తెం హెచ్చరికకాని వినపడలేదు.

ఫిష్ ప్లేట్ చివరి బోల్టు తువ్వు పట్టి బిగుసుకుపోయి వుంటే దానిని నాలుగు వైపుల రాతితో కొడుతున్నారు.

హఠాత్తుగా తల వూడిపోయినట్లయింది తన జుత్తుపట్టి లాగినదెవరా అని చూచాడు కన్నారావ్.

సి.ఐ.ఎస్.ఎఫ్ జవాను!

—గురువారం తెల్లవారు ఝామున శ్రీనివాస్ కలలో పరీక్షిత్తు హీరోగా, పాము విలన్‌గా హోరాహోరీ పోరాడుతున్నారు వాడు నిద్రలోనే "బలే బలే" అని అరిచాడు. వాడి కేకకు మెలకువ వచ్చిన సుమతి వాడిని దగరకు లాక్కుని వాడి కాళ్ళమీద తొలిగిన దుప్పటిని సరిజేసింది.

టెలిఫోన్ మోగింది.

అదిరిపడి లేచి వెళ్ళింది సుమతిహాల్లోకి. మరునిముషం వచ్చి శ్రీపతిని కుదపి లేపింది.

ఎక్కడినుంచబ్బా ఇప్పుడు ట్రంకాల్- అనుకుంటూ వెళ్ళి అందుకున్న శ్రీపతి కుర్చీలో కూలబడ్డాడు.

ఆ ఫోన్‌కాల్ రెండునిముషాల్లో ముగి సింది.

శ్రీపతి కుర్చీలోంచి లేవలేదు.

"ఏమండి.... ఏమయింది!" అని ఆదుర్దాగా అడిగింది సుమతి

"ప్రాజెక్టు సైట్ నుండి సిమ్మెంటు బస్తాలు వస్తున్న మనలారీని ఎన్‌హెచ్-5 దగ్గర పోలీసులు అటకాయించారట." అని చెప్పి వెంటనే తన అడ్రసు పుస్తకం తెచ్చి రెండు నెంబర్లకు ఫోన్‌చేసి క్షమాపణలతో మొదలుపెట్టి దన్యవాదాలతో ముగించి లేచాడు.

బట్టలు తొడుక్కున్నాడు.

గరాజ్‌నుండి కార్‌తీసి తనే నడపసాగాడు పోలీసు స్టేషన్‌లో సి.ఐ.... అతడిని చూడగానే లేచి నిలబడ్డాడు.

"అయ్యో-తమరే వచ్చారేటండీ ఇవాళప్పుడు_" అని నమస్కారం చేశాడు.

"పరవాలేదండి....అవసరం వచ్చినప్పుడయినా రావద్దంటే ఎలా?"

— అని శ్రీపతి వివరంగా అన్నీ చెప్పాడు.

"అయ్యో వెధవా! ఆ కేశవులుగాడా శ్రీకాకుళం నుంచి మొన్ననే వచ్చినాడండీ. వాడికీ వూళ్లో పెద్దఎవరో, చిన్నెవరో ఇంకా తెలీదండీ. పొరపాటైపోయింది.... మీ కెందుకు నేనింకో పది నిముషాల్లో మీలాటి దగ్గరుంటాను, దానిని సూర్యోదయంలోగా మీ దుకాణంలోకి అన్‌లోడింగ్ చేయించక పోతే సీ ఎమ్‌తో చెప్పి నా ఉద్యోగం తీయించేయండి—" అన్నాడు సి.ఐ.

"భలేవారండి! మీలాంటి మిత్రులుండ బట్టే ఏదో ఇలా బ్రతకగలుగుతున్నాము—" అన్నాడు శ్రీపతి.

"అమ్మమ్మ ఎంతమాట.... నేను వసంతా తెమిల్చి ఏదో గంటలో మీ ఇంటికొచ్చి రిపోర్టిస్తాను కదా...."

"తప్పక రండి—" అని లేచిన శ్రీపతి, సిఐ లోపలి గది దాటి బయట హాలుదాటి హాల్లోకి రాగానే—

"బాబుగారూ!"అని అరుపు వినబడింది.

"బాబుగారూ! నన్ను చెయ్యాని చెప్పండి. బాబుగారా.... నన్ను కొట్టొద్దని చెప్పండి బాబుగారూ!బాబుగారూ!"—

అటువైపు కటకటాలవెనక అరుపు, ఏడుపు, కన్నీరు, కవు చారలుగా కన్పించిన కన్నారావును చూచి శ్రీపతి గబుక్కున తల ఇటు తిప్పుకున్నాడు.

"వాళ్ళమ్మ మా ఇంట్లో పని చేస్తుం దేది. ఓ సారి ఓ స్టీలు గ్లాసు దొంగిలించి పట్టుబడింది పన్నించి తీసేశాం. అప్పు డప్పుడు ఏదయినా పద్దీ సద్దీ తినడానికొచ్చే వాడు కాబోలీ వెధవ—" అని శ్రీపతి వివ రించాడు.

"అలాగాండి అంత దొంగనాకొడుకు లండి, రాత్రి పోద్దు ఏరియాలో రాళ్ళదొంపుల కాడ దొరికాడండి, వీళ్ళకి పెద్ద న్యూసెన్స యిందండి."

"అంతే తల్లి దొంగ అయితే బిడ్డ దొరెలా అవుతాడు?" అంటూ జెనెటిక్ సూక్తిని పల్లించిన శ్రీపతి— "బాబుగారూ!" అన్న గావుకేక విని అదిరి పడ్డాడు.

"నోరుముయ్యేస్!" అని కానిస్టేబుల్ కర్రతో ఒక్కటిచ్చుకున్నాడు.

కానీ కన్నారావ్ అంత నొప్పిలోనూ చూచిన చూపు ఎందుకు చురుక్కుమందో సిమెంటు బస్తాకు అర్థం కాలేదు; బస్తా కారెక్కి ఇల్లు చేరింది.

— శుక్రవారం తెల్లవారు ఝామున శ్రీనివాస్ నిద్దర్లో వున్నాడు. శ్రీపతి నిద్ర పోతున్నాడు సుమతి మేలుకుంది, అయినా పడుకునే వుంది.

శ్రీపతి తల్లి లేచి, తల స్నానంచేసి తోటలోంచి పారిజాతాలు ఎంచవర్ణాలు. మందారాలు, తులసి, విరజాజి కోసి వెండి బుట్టలోకి తీసుకుంది; "హిరణ్య వర్ణాం హరిణీం—" అంటూ శ్రీ సూక్తం వల్లిస్తూ పూజ గదిలోకి వచ్చింది.

గదంతా తుడిచి ముగ్గు వేసింది,

దీపాలు వెల్గించింది.

రెండు వందల — కాశీ పెన్సిలిన్ సీసాలను అరల్డయిట్‌తో అతికించి తయారు చేసిన అతి అందమైన నాలుంతస్తుల మందిరం మధ్య వెండి మహాలక్ష్మి విగ్రహం వుంది, అటూ ఇటూ వెంకటేశ్వరుడు, దుర్గ సరస్వతి, రాముడు, కృష్ణుడు కొలువు తీర్చి వున్నారు.

పెద్దామె పూజ ఆరంభించింది.

ఇందు శీతలాయైనమః—

"ఆహ్లాదజనన్యైనమః

తుష్ట్యైనమః—

దారిద్ర్యనాశిన్యై నమః—"

లక్ష్మి అష్టోత్తరం సాగుతూంది,

ఖణేల్ మంది!

ఒక్క గులకరాయి కిటికీగుండా తుపాకి గుండులా దూసుకొచ్చి ఆ లక్ష్మి మందిరం పై కలశాన్ని తాకింది! అది ముక్క లయింది.

"అయ్యో!" అని అదిరి పడిపోయిం దావిడ. కాంపౌండ్ గోడమండి ఎవరో గెంతి వీధిలోకి పరుగెత్తడం ఆమె విన లేదు.

"ఏమయింది అమ్మా—" అని కుచ్చి ళ్ళూడి పోతుండగా పరుగెత్తు కొచ్చింది సుమతి.

ఆ వెనుకే వచ్చాడు శ్రీ పతి.

—శ్రీనివాస్ నిద్రలో పాము కాటేసింది. పరీక్షిత్తు శరీరంలోకి విషం ఎక్కసాగింది.

ఆతడు విష్ణుమూర్తిని ప్రార్థించసాగాడు!

—o—

